తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
20 ఆగస్టు 2025
Follow :



# అభివృద్ధికి అంకురార్పణ... అరికెపూడి

- శేరిలింగంపల్లిలో 79.58 కోట్ల నిధులతో నాలాల విస్తరణ పనులు
- వరద ముంపు నుండి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని పరిరక్షించడమే ప్రధమ కర్తవ్యం ... పిఏసి చైర్మన్ అరికెపూడి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి) :** సాంకేతిక రంగంలో హైదరాబాద్ అభివృద్ధికి తలమానికంగా నిలిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టడానికి ముందుకు సాగనున్నామని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు చందానగర్ డివిజన్ పరిధి శాంతినగర్ కాలనీలో 18.92 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు చేపట్టనున్న నాలా విస్తరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ఆర్ సిసి బాక్స్ డ్రైవ్ నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఉప్పలపాటి శ్రీకాంత్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎస్ఎన్డిపి అధికారులతో కలిసి ఆయన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎన్డిపి ఫేస్-2లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో 79.58 కోట్ల రూపాయల అంచనా తో నాలా విస్తరణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామం అన్నారు. ఇందులో భాగంగా చందానగర్ డివిజన్ పరిస్థితి శాంతినగర్ కాలనీలో 18.92 కోట్ల రూపాయల నిధులతో పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు నూతనంగా చేపట్టనున్న నాలా విస్తరణ పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టడం శుభపరిణామం అన్నారు. సుదీర్ఘకాలంగా నెలకొన్న ఈ సమస్యకు నేటితో శాశ్వత పరిష్కారం లభించనుంది అన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలో వర్షపునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేలా భారీ నిధులతో చేపట్టనున్న నాలా విస్తరణ పనులతో విప్లవాత్మక అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. చిన్నపాటి వర్షానికి వరద నీరు కాలనీలను ముంచెత్తడం జరుగుతుందని, తద్వారా ఎంతోమంది నిరుపేదలు, అభాగ్యులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నందున సదరు సమస్యలకు శాశ్వత ముగింపు పలకాలన్న గొప్ప సంకల్పంతో నాలా విస్తరణ పనులను చేపడుతూ సాంకేతిక

➤ 5లో..



## రోడ్ల మరమ్మతుపై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన పోల్కంపల్లి గ్రామ ప్రజలు

### అతి త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29 (జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామ ప్రజలు తొర్రురులోని క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలవటం జరిగింది. పోల్కంపల్లి నుండి రాయపోల్, పోల్కంపల్లి నుండి బాట సింగారం రోడ్లు పూర్తిగా గుంతలమయం అయ్యిందని గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సమస్యపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ వెంటనే పంచాయితీ రాజ్ డిఈకి ఫోన్ చేసి వీలైనంత తొందరలో సమస్యను పరిష్కారం చేయాలనీ ఆదేశించడం జరిగింది. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగించవద్దని తెలిపారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకవైపు కెసిఆర్ చేసిన అప్పులకు మిత్తిలు కడుతు మరోవైపు రాష్ట్రాన్ని ప్రగతిపతంలోకి తీసుకోవడానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. పేదవారి సొంతింటి కళను నేర్వర్చటానికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపణి చేశామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో రాజిపడే ప్రసక్తి లేదని అంచేలాంచెలుగ నియోజకవర్గం ని అభివృద్ధి చేస్తానని అన్నారు. బట్టసింగారం బిర్జి నిర్మాణానికి నిధులు కేటాయించామని త్వరలోనే రోడ్ల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ట్రాన్స్‌పోర్టేషన్‌లో నిబద్ధతను పెంచుకోవాలి

మాదాపూర్ ట్రాఫిక్ జాయింట్ సిపి





## పత్తికుంట చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన చార్మినార్ జోనల్ కమిషనర్

**రాజేంద్రనగర్, ఆగస్టు 29 (జనం సాక్షి) :**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తికుంట, పల్లె చెరువు వద్ద అధికారులు వినాయక నిమజ్జనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి సర్కిల్ కమిషనర్ సురేందర్ రెడ్డి తో కలిసి పత్తికుంట చెరువును సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సుమారు 2000 వరకు వినాయక మండపాలు కొలువుదీరాయని శుక్రవారం మూడో రోజుతో గణేష్ నిమజ్జనానికి తాకిడి పెరిగిందని ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పొగడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి, గణేష్ ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, వినయ్, రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి సందీప్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

- వరదలలో ప్రజల ప్రాణాలను కాపాడడంలో రేవంత్ సర్కార్ ఫెయిల్
- బురద రాజకీయం మానుకోండి
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే కేపీ వివేకానంద వ్యాఖ్యలు



**కుత్బుల్లాపూర్ :** భారీ వర్షాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అవస్థలు పడుతుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మృత రాజకీయాలు చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద గౌడ్ విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా ప్యాంటు వద్ద విలేకరులతో పలు విషయాలపై ప్రభుత్వాన్ని విమర్శించారు. గత వారం రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వచ్చిన వరదల లో ఎంతో మంది ప్రజలు ప్రాణాలను కోల్పోయారని వారిని కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. హాస్య నష్టం తో పాటు ప్రాణనష్టాన్ని నివారించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబించింది అన్నారు. వర్షాలు ,వరదలపై సమీక్ష నిర్వహించకుండా 2038లో జరిగే ఒలంపిక్స్ నిర్వహణపై ,మూసి సుందరికరణ పై సమీక్ష చేస్తాననడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు ఎప్పుడు నిర్వహించిన తాము అన్ని విషయాలపై ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గతంలో అసెంబ్లీ వేదికగా నా పైన ఎన్నో ఎంక్వయిరీ , కమిషన్లు వేసి ప్రభుత్వం సాధించింది ఏమీ లేదన్నారు. కాలేశ్వరంపై ప్రజలకు స్పష్టత ఉందని తెలిపారు. స్పష్టత లేనిది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నారు. కాలేశ్వరం పై వేసిన కమిషన్ కాంగ్రెస్ కమిషన్ అని విమర్శించారు. కాలేశ్వరం తో పాటు ఫార్ములా వన్ అంశాలపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరదలతో, యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని విమర్శించారు. రాబోయే రోజులలో అన్ని వేదికల పైన ప్రభుత్వ తప్పులను తేడా తెలియ చేస్తామని హెచ్చరించారు.

## గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 29 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్‌లో శుక్రవారం గణేష్ నవరాత్రి ఉత్సవాలను పుష్కరించుకొని నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పల్లా వెంకటరెడ్డి, గణేష్, వీరస్వామి, గణేష్ పటేల్, వీరాచారి, విట్టల్ ముదిరాజ్, బ్రహ్మాచారి, మైలారం రాజు, హనుమంతు, తిరుపతి రావు, పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ



**కేశంపేట్ , ఆగస్టు 29 (జనంసాక్షి) :** మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి స్థానిక బీఆర్ఎస్ నాయకులు, పాఠశాల సిబ్బంది భూమి పూజ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లను కట్టించాలని విద్యార్థులు కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో టాయిలెట్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్సీకి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, సింగిల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య , గ్రామ మాజీ సర్పంచులు బడక వెంకటయ్య , జంగయ్య, పాపిరెడ్డి కూడా మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి , కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి , పోమాల్ పల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, తొమ్మిది రేకుల గ్రామ సీనియర్ నాయకులు బాలరాజ్ గౌడ్ , తొమ్మిది రేకుల మాజీ ఎంపీటీసీ యాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి , విద్యా కమిటీ చైర్మన్ అనిత , నాయకులు నాగరాజు, నాగిళ్ల వెంకట్ , జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, ఉమాపతి, బండ నిరంజన్, ఫైజల్ ఖాన్ , సత్యనారాయణ, పద్మ శ్రీనివాస్, విక్యా నాయక్ , రమేష్ నాయక్, చందు నాయక్ , ఆంజనేయులు, బద్రి నాయక్ పాల్గొన్నారు.

## యువ కెరటం కళ్యాణి శివకృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**కూకట్ పల్లి, ఆగస్టు 29(జనంసాక్షి):** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి ప్లాజాలో ప్లాజా క రాజా పేరిట కొలువు దీరిన గణనాథుడిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. ప్లాజా క రాజా వినాయకుడికి పూజలు నిర్వహించిన అనంతరం మండపం వద్ద యువ కెరటం న్యూ వేంకటేశ్వర మొబైల్స్ షాపు, కళ్యాణి శివకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దఎత్తున అన్న ప్రసాద సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణి శివకృష్ణ మాట్లాడుతూ, విఘ్నాలు తొలగించి తొలి పూజలు అందుకునే వినాయకుడికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. కొన్ని సంవత్సరాలుగా పద్మావతి ప్లాజాలో వివిధ రూపాలలో కొలువు తీరుతున్న గణనాథుడికి భక్తులతో కలిసి సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో ప్లాజా కా రాజా గణేశుడి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో మరింత గొప్పగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవ, తోట భాస్కర్, శ్రీపతి, ప్రసాద్ ప్రభృతులు పాల్గొన్నారు.

# పోలీసుల పహారాలో యూరియా పంపిణీ

- క్యూలైన్లో ఇబ్బందులు పడుతున్న రైతులు





**శంకర్ పల్లి ఆగష్టు 29 (జనంసాక్షి):** వర్షాలు కురుస్తున్నందున రైతులు యూరియా కోసం క్యూలైన్లో ఇబ్బందులు పడి మరి తీసుకెళ్తున్నారు.శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని సహకార సంఘం భవనం వద్ద యూరియా కోసం రైతులు క్యూలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారు.రెండేసి సంచులు ఒక ఎకరాకు మాత్రమే సరిపోవడంతో రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులు ఇవ్వడంలో ఘోరంగా విఫలమైందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. కనీసం సన్నా చిన్న కారు రైతులు 5 ఎకరాల లోపు భూమి కలిగిన వారై ఉంటే వారికి సుమారుగా 10 ఎకరాల యూరియా అవసరం ఉంటుంది. కానీ క్యూ లైన్ లో నిలబడితే కేవలం రెండు సంచులు మాత్రమే ఇవ్వడం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం రైతులకు సరిపడా యూరియా ఇవ్వడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా ఇవ్వకపోగా పోలీసుల పహారాల్లో పంపిణీ చేయడం ఏంటని ప్రశ్నించారు. శంకర్ పల్లి సొసైటీ భవనంలో శుక్రవారం 225 బస్తాలు రాగా వాటిని పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి చైతన్య తెలిపారు. కాగా ఆగ్రో రైతు మార్కెటింగ్ కార్యాలయం వద్ద మరో 225 బస్తాలు వచ్చాయని వాటిని కూడా త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# నాటి వామపక్ష పార్టీల పోరాట ఫలితమే నేటి ఉచిత విద్యుత్

- సీపీఎం, కేవీపీస్



**తాండూరు అగస్టు 29(జనంసాక్షి):** 25సంవత్సరాల క్రితం వామపక్ష పార్టీలు చేసిన పోరాట ఫలితమే నేడు ప్రజలు అనుభవిస్తున్న ఉచిత విద్యుత్ అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యు.బుగ్గప్ప,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,అన్నారు. విద్యుత్ పోరాటం జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం రాత్రి యాలాల మండల కేంద్రంలో క్యాండిల్‌తో నాటి విద్యుత్ పోరాట అమరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా యు.బుగ్గప్ప, ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ ప్రజల పెట్టుబడి, శ్రామికుల కష్టార్జితంతో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించారని అటువంటిది,నాటి ప్రభుత్వము ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేసిందని అన్నారు .ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం ఫలితంగా నాటి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 15శాతం విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఒప్పందాలు చేసుకున్నదని, ఆ ఒప్పందానికి జరిగిన వ్యతిరేక పోరాటమే ఈ విద్యుత్ ఉద్యమమని అన్నారు.నాడు 9 కమ్యూనిస్టు పార్టీలు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా,బాషీర్బాగ్ వద్ద ప్రభుత్వం అన్యాయంగ కాల్పులు జరిపిందని ఈ కాల్పుల్లో,రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి అమరులయ్యారని తెలిపారు. నాటి అమరుల త్యాగం వల్లే వ్యవసాయ రంగంపై జయతీ గోష్ కమిటీ ఏర్పాటు అయ్యిందని గుర్తు చేశారు.నాటి పోరాటం వల్లనే విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించు కున్నారని గుర్తు చేశారు.నాడు విద్యుత్ రాష్ట్రాల ఆధీనంలో ఉండేదని,కానీ నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ను తన ఆధీనంలోకి తీసుకొని అంబానీ ఆదానీ కంపెనీలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్టాలకు ఆదేశాలు జారీ చేసిందని,తన ఆదేశాలు పాటించని రాష్ట్రాలకు రుణాలు ఇవ్వడం లేదని విమర్శించారు.విద్యుత్ మానవుడి జీవితంలో కీలకమైనటువంటిదని విద్యుత్ ను ప్రైవేటీకరిస్తే పెట్రోల్,డీజిల్,ధరలు పెరిగినట్లుగా విద్యుత్ చార్జీలు సైతం నిరంతరం పెరుగుతాయని,సామాజిక న్యాయానికి పాతరేస్తారని, వ్యవసాయ రంగం కుంటుపడు తుందని దేశ అభివృద్ధి ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్రం ప్రారంభంలో ఏ ఒక్క ప్రయివేటు కంపెనీ దేశంలో విద్యుత్ రంగంలో పెట్టుబడులకు ముందుకు రాలేదని కానీ నేడు ప్రజలు సృష్టించిన సంపదను ప్రైవేట్ శక్తులకు అప్పచెబుతున్నారని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలు,ఆస్తుల పరిరక్షణ ద్వారా మాత్రమే అన్ని రకాల చార్జీలకు,ధరల పెరుగుదలకు ,దోపిడీ,పీడనకు అడ్డుకట్ట వేయగలమని అన్నారు.నాడు వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల వల్లనే నేటి ప్రభుత్వాలు ఉచిత విద్యుత్ ను మరియు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.నాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న ప్రైవేటికరణ విధానాలకు వ్యతిరేకంగా,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై జరిగే ఐక్య పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కే.నర్సిములు, వేణుగోపాల్, లాలప్ప,హన్మంతు, జోగు రమేష్ ,యు.శివకుమార్, పల్లె మహేష్,నరేష్,సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదులు



**తాండూరు అగస్టు 29(జనంసాక్షి):** విద్యార్థులు విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదులు పేర్కొన్నారు. శుక్రవారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారం.ఈ సందర్భంగా ప్యానెల్ న్యాయవాదులు జిలాని, సుదర్శన్, ఆనంద్‌లు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం , 6 నుండి 14 సంవత్సరాల విద్యార్థులు తప్పనిసరిగా ఉచిత నిర్బంధ విద్యను అభ్యసించాలని అన్నారు. ఆర్టికల్ 21ఎ ప్రకారం భారత రాజ్యాంగం విద్యార్థులకు విద్య ప్రాథమిక హక్కు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులు పాఠశాలలో క్రమశిక్షణగా ఉండాలని ఎవరు కూడా ర్యాగింగ్ కు పాల్పడకూడదు అని ఇది చట్టరీత్యా నేరమని రుజువైతే చర్య తప్పదని అన్నారు. విద్యార్థినిలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన మరియు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు చదువుకోకుండా బాల కార్మికులుగా పనిచేస్తూ ఎక్కడైనా కనిపిస్తే చైల్డ్ లైన్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, డీన్ ప్రభాకర్, కోర్ట్ సిబ్బంది ప్రేమ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియంలో ఘనంగా క్రీడా దినోత్సవం




**శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి) :** జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిజెఆర్ స్టేడియంలో క్రీడాకారులతో కలిసి జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత హాకీ మాంత్రికుడు, మేజర్ ద్యాన్ చంద్ చిత్రపటానికి కో ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్ర్డీడల వైపు అసక్తిని పెంపొందించుకోవాలని, జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే క్రీడారంగం కూడా ఎంతో తోడ్పాటు అందిస్తుందని వారన్నారు. నిత్యం క్రీడలతో మమేకమవడం ద్వారా శరీరపుష్టి, మంచి ఆరోగ్యం తద్వారా సంకల్పం ఏర్పడి జీవితంలో అన్ని రంగాలలో రాణించడానికి మార్గం సుగమవుతుందన్నారు. భారతదేశం 70వ దశకంలోనే హాకీ క్రీడలో రాణించడంతోపాటు విశ్వక్రీడల వేదిక ఒలంపిక్స్ లో సైతం రాణించి బంగారు పథకాలను సాధించడానికి ప్రధాన భూమిక పోషించింది, ప్రపంచ పటంపై భారత పతాకాన్ని రెపరెపలాడించింది ధ్యాన్ చెందే అని కొండా విజయ్ కుమార్ పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో కార్యక్రమంలో భాగంగా పలు క్రీడలకు సంబంధించిన కోచ్ లను ప్రత్యేకంగా హెూప్ ఫౌండేషన్ ద్వారా సన్మానించారు. కార్యక్రమంలో కోచ్ లు డగ్లస్, రవీందర్, వెంకటేశ్, నవీన్, మహేశ్, సురేశ్, శ్వేత తదితరులు పాల్గొన్నారు .

# ప్రజల దాహార్తిని తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **ఎమ్మెల్యే నిధులు రూ,5 లక్షల,తో వాటర్ సప్లై పైపు లైన్ పనులు ప్రారంభం**
- **ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి**



**తలకొండపల్లి ఆగస్టు 29(జనంసాక్షి):** ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు రక్షిత మంచినీరును అందించడానికి కృత నిశ్చయంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఏఎంసీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గ్రామపంచాయతీ వాటర్ సప్లై పైపులైన్ శిథిలావస్థకు చేరడంతో మంచి నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది.దీంతో ఇట్టి సమస్యను స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,దృష్టికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకుపోవడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్పందించి తన నిధుల నుండి కొత్త పైపులైన్ నిర్మాణం కొరకు రూ,5 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి పైపులైన్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ..మంచినీటి సరఫరా సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన స్థానిక శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి,కి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.పైపులైను పనులను నాణ్యతతో నిర్మించి ప్రజలకు రక్షిత మంచినీరును త్వరతగతిన అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాస్ మూర్తి,ఎం అంబాజీ,మాజీ ఉప సర్పంచ్ అజీజ్,నాయకులు ఎండి యూసఫ్,వి.రాజు,ఎండి అబ్బాస్,చింతకాయల లక్ష్మణ్, ఎం.డి.నయ్యూం, పులిజాల విష్ణు,మిడత రమేష్,ఎరుకలి మల్లేష్, పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం : జైపాల్ రెడ్డి



**శామీర్ పేట్ ( జనంసాక్షి):** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరమని మేడ్చల్ జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. పొన్నాల చెందిన రగిరి బాలనర్సింహకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 42,500 రూపాయల మంజూరు అయిన చెక్కును లబ్ధిదారునికి అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పొన్నాల మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేశ్ అంద జేశారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ఎవరైన అనారోగ్యం బారిన పడితే ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# సెప్టెంబర్ 7 న చలో హైదరాబాద్ ను విజయవంతం చెయ్యాలి

**– శివబాబు**



**శామీర్ పేట్ (జనంసాక్షి):** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ సమావేశాలను అత్యవసరంగా ఏర్పాటు చేసు కొని, సెప్టెంబర్ 7వ తారీకు చలో హైదరాబాద్ ప్రోగ్రాంను విజయవంతం చెయ్యాలని ఐ ఏఫ్టీ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలపై 7 తారీఖున హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశంను విజయ వంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ అండ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి శివబాబు ఐఎఫ్టియు జిల్లా నాయకులు డి యాదయ్య ఐఎఫ్టియు మండల నాయకులు శ్రీకాంత్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

- సైకాలజిస్ట్ రాధాకృష్ణ రావు



**కేశంపేట, ఆగస్టు 29 (జనంసాక్షి) :** తరగతి గదిలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ప్రముఖ సైకాలజిస్ట్ మ ందుమల రాధాకృష్ణ రావు అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అవగాహన కార్యక్రమానికి రాధాకృష్ణ రావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చదువు నేర్పిన గురువుల విలువను గ్రహించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లి దండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చెయ్యొద్దని సూచించారు. విద్యార్థులకు పరీక్షలు అనేవి కఠినమైనవి కావని పండగ రోజులని హితవు పలికారు. విద్యార్థులకు అద్భుతమైన స్ఫూర్తిని నింపారు. అనంతరం కళాశాల సిబ్బంది రాధాకృష్ణ రావు సన్మానించారు.

## బొంరాస్ పేటలో ప్రధానోపాధ్యాయులకు శిక్షణ



**బొంరాస్ పేట,ఆగస్టు 29 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు ఎస్ .హెచ్ .వి.ఆర్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి హరిలాల్ మాట్లాడుతూ స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయ రేటింగ్ 2025-26 వాషింగ్,పర్యావరణ అనుకూల పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభను గుర్తించడంలో భాగంగా త్రాగునీరు,మరుగుదొడ్లు,సబ్బుతో చేతులు కడుక్కోవడం వంటి 60 ప్రశ్నలపై యాప్ ద్వారా లాగిన్ అయి పూర్తి వివరాలతో ఫోటోలతో సహా నింపాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అబ్జర్వర్ వివేక్,ఆర్పి నవీన్ కుమార్,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పిత్తాశయ కోలాంగైటిస్ రోగుల కోసం సరోగ్లిటజర్

**ఖైరతాబాద్, ఆగస్ట్ 29 (జనంసాక్షి) :** పిత్తాశయ కోలాంగైటిస్(పిబిసి) ఉన్న వయోజన రోగుల చికిత్స కోసం సరోగ్లిటజర్ ఉపయోక్తం అవుతుందని జైడస్ లైఫ్సైన్సెస్ ఛైర్మన్ పంకజ్ పటేల్ తెలిపారు. ఈ మేరకు జరిపిన పరిశోధనలో ఈ విషయం వెల్ల డైనట్టు చెప్పారు. ప్రాథమిక పిత్తాశయ కోలాం గైటిస్ (పిబిసి) ప్రాథమిక బిలియరీ కోలాంగైటిస్ (పిబిసి) అనేది అరుదైన, ప్రగతిశీల ఆటో ఇమ్యూన్ వ్యాధి అని, ఇది క్రమంగా పిత్త వాహికలను నాశ నం చేస్తుందని అన్నారు. దీని ఫలితంగా కాలేయంలో పిత్తం పేరుకుపోతుందని, దీని ఫలితంగా ఫైబ్రో సిస్, సిరోసిస్, కాలేయ మార్పిడి చేసుకోవాల్సి వస్తుందని, లేదంటే రోగి మరణిస్తారని చెప్పారు. ప్లేసిబోతో పోలిస్తే రోగుల శాతంలో గణాంకపరంగా ముఖ్యమైన చికిత్స వ్యత్యాసం సరోగ్లిట జార్ తో వైద్యపరంగా అర్థవంతమైన జీవరసాయన ప్రతి స్పందనను సాధించిందన్నారు. ప్లేసిబోతో చికిత్స పొందిన వారితో పోలిస్తే సరోగ్లిటజర్ 1ఎ పిక్స్ 3 ఫలితాలు దీర్ఘకాలిక కాలేయ వ్యాధికి చికి త్సలను అభివృద్ధి చేయడానికి తమ నిబద్ధతను బలోపే తం చేస్తా యన్నారు. క్లినికల్ ప్రాక్టీస్‌లో, ప్రామాణికంలో ఉన్నప్పటికీ కష్టపడటం కొనసాగించే రోగులను తాము తరచుగా చూస్తామని ఇండి యానా యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్, ఎపిక్స్ త్రీ అధ్యయ నంకోసం గ్లోబల్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఇండియానా యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ రాజ్ వుప్పలంచి అన్నారు. ంచని పిబిసి ఉన్న వ్యక్తుల సంరక్షణను రోగులు, కుటుంబాలు, పరిశో ధకులకు తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# ముసాయిదా జాబితాల్లో తప్పులు

**– మాజీ సర్పంచ్ కె. రాజి రెడ్డి**



**దోమ ఆగస్ట్ 29 (జనంసాక్షి):** దోమ గ్రామపంచాయతిలో వార్డ్ వైస్ డిస్ప్లే చేసిన ఓటర్ల ముసాయిదా జాబితాల్లో అన్ని తప్పులే జరిగాయి. అని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి తెలిపారు శుక్రవారం అయన మీడియాకు ఒక ప్రకటన ద్వారా దోమ గ్రామపంచాయతీ పరిధి లోని తమ నివాసం ఉండే ఆరవ వార్డ్ ఓటర్ లిస్ట్ ను పరిశీలించగా వార్డ్ మధ్యలో ఉన్న నివాస గృహాలకు చెందిన దాదాపు 80 ఓట్లు ఇతర వార్డులో వచ్చాయి అలాగే మరో రెండు వార్డులు ఏడు నాలుగు వార్డుల ఓటర్ లిస్ట్ లు పరిశీలించగా దూరంగా ఉండే ఇళ్ల ఓటర్లను చేర్చారు.ఈ విషయంను ఎంపీడీఓ గామ్య పంచాయతీ కార్య దర్శి ద్రుష్టి కి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఒక వార్డ్ లో చేసిన తప్పు తో గ్రామపంచాయతి ఓటర్ లిస్ట్ లు మొత్తం తప్పుగా చేసారు ఈ విషయం పై అధికారులు స్పందించి పాత వార్డుల వారిగానే పెరిగిన ఓటర్ల తో ఇళ్ళు ఉన్న చోటనే అదే వార్డ్ లో ఓటు వేసుకునేలా అవకాశం కల్పించాలని రాజిరెడ్డి ఎంపీడీఓ ను కోరారు. ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా కొత్త ఓటర్ల ను చేర్పించడం చనిపోయిన వారిని డిలీట్ చేయడం డబల్ ఓట్లను గుర్తించడం శాశ్వతంగా వెళ్లిన ఓటర్లను గర్తించి వారి అనుమతి తో వారి ఓట్లను తొలిగించడం వంటి పని నీ బీఎల్ఓ లతో చేయించే పర్యవేక్షణ అధికారి తప్పిదాల వల్ల దోమ గ్రామపంచాయతి ఓటర్ల జాబితా తప్పుల తడక గా మారిందని రాజిరెడ్డి పేర్కొన్నారు నివాసం ఉండే చోటా ఓటర్ ఆ వార్డులో ఓటు వేసుకునే పరిస్థితి కల్పించని దుస్థితి లో ఓటర్లు ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేసారు పక్క గ్రామపంచాయతీ లో మృతి చెందిన ఓటరు కూడా దోమ వార్డ్‌లో ఓటరు గా నమోదు అయ్యారు ఓటర్లు అందరు తమ ఓటు తమ వార్డ్‌లో ఉందా లేదో చూసుకోవడానికి విస్తృత ప్రచారం చేయాల నీ రాజిరెడ్డి కోరారు....

## ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో ప్రభుత్వం నుంచి అనుమ తులు ఉన్న మా వాహనాలకు ఆటంకపరిచి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ పై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన దండుగుల కృష్ణయ్య ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అనుమతులు ఈనెల 22 న రావుల పోశయ్య అనే రైతు వద్ద లేవలింగ్ కు మరియు మైనింగ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాను. మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ మంకాల కర్ణాకర్ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మట్టి తరలించే వాహనాలను అడ్డుకొని ఇబ్బంది పెట్టారని అన్నారు. వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## నెక్నాంపూర్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



**రాజేంద్రనగర్, ఆగస్టు29(జనంసాక్షి):** వినాయక చవితి నవరాత్రుల్లో మూడవ రోజు నిమజ్జనం లో భాగంగా మణికొండ మున్సిపాలిటీ నెక్నాం పూర్ చెరువు వద్ద నిమర్జనం ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ తో కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కమిషనర్ తో చర్చించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జితేందర్ , కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్ కుమార్, అహమద్ షా ఖాన్, డిఈఈ శివ సాయి, డిఈ సంజయ్ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్

**మర్పల్లి ఆగస్టు 29 (జనంసాక్షి):** అనారోగ్యానికి గురైన మర్పల్లి మండల పరిధిలోని మల్లికార్జున గిరి మాజీ సర్పంచ్ లక్ష్మయ్య ను శుక్రవారం మండల నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ ప్రమర్శించారు. ఆయనతో మాట్లాడి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బంటు రమేష్, శ్రీనివాస్, యాదయ్య, పాల్గొన్నారు.

# ఆలయాలు మన ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలు

- **ఆలయ నిర్మాణానికి రూ,1లక్ష విరాళం,పెయింటింగ్ పనుల పూర్తికి హామీ...**
- **ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**కడ్తాల్ ఆగస్టు 29(జనంసాక్షి):** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు,దైవ కార్యక్రమాల నిర్వహణకు నిలయాలు అని వీటిని నిర్మించడం గొప్ప విశేషం అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కడ్తాల్ మండల పరిధిలోని కానుగు బావి తండాలో నిర్మాణంలో ఉన్న తులా భవానీ మాతా దేవాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కానుగుబావి తండా తుల్జా భవానీ మాత దేవాలయ అభివృద్ధికి తండా ప్రజల కోరిక మేరకు తన వంతు సహకారంగా ఆలయ మొదటి దశ నిర్మాణానికి రూ. 1లక్ష విరాళం అందించారు.చివరి దశ నిర్మాణంలో బాగంగా ఆలయానికి పెయింటింగ్ పనులను పూర్తి చేసి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..తుల్జా భవానీ మాత ఆలయాభివృద్ధికి అడిగిన వెంటనే మొదటగా రూ,1లక్ష విరాళం అందజేశారని,మళ్లీ ఆలయాన్ని సందర్శించి మొత్తం పెయింటింగ్ పనుల పూర్తి చేయుటకు హామీ ఇచ్చినందుకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గొప్ప దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



తన ప్రయాణంలో గొప్ప స్థానాలను చేరుకోవాలని మనసారా దీవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బీక్య నాయక్,ఉప సర్పంచ్ పాండు నాయక్,ఆలయ కమిటీ సభ్యులు బీచ్య నాయక్,నరేష్,రాజు శ్రీను,రతన్, శివ,మహేష్,ప్రవీణ్,రాంచందర్,సేవ్యా,శంకర్,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు రాజేష్,తాలూకా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా,మండల అధ్యక్షులు బోసు రవి,పట్టణ అధ్యక్షులు కిరణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో విద్యార్థులు అవగాహనతో

# ఆధునిక సాంకేతికతను పెంపొందించుకోవాలి

- **విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**
- **విద్యాజ్యోతి కళాశాలలో హ్యాకథాన్ ప్రారంభం**

**మొయినాబాద్ ఆగస్టు 29 (జనంసాక్షి):** ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు నేటి ఆధునిక సాంకేతికలను ఉపయోగించి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని విద్య జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో 48గంటల హ్యాకథాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు నేటి సాంకేతిక రంగంలో ఆధునిక సమస్యలకు పరిష్కారాలు కనుక్కోవడంలో ముందుండాలని సూచించారు. 2025 వారికి ఇది మంచి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఏకతాలాంటి వేదికలు విద్యార్థుల సృజన సృజనాత్మకత పనితనం గ్లోబల్ దృష్టి కోణాన్ని పెంపొందిస్తాయని సూచించారు. ఇది ఒక విద్యా ఉత్సవం అని తెలిపారు. కళాశాలలో నిర్వహిస్తున్న హ్యాకథాన్ విద్యార్థుల తమ ఆవిష్కరణత్మక ఆలోచనలు ప్రదర్శిస్తున్నాయని అన్నారు. ఈ వేదిక ద్వారా



విద్యార్థులు అన్వేషించే అవకాశం విద్యార్థులు,పరిశ్రమ నిపుణులతో నెట్వర్కింగ్ నిజమైన సమస్యలకు డిజిటల్ పరిష్కారాలు రూపొందించుకునే అవకాశం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన, అకాడమిక్ డైరెక్టర్ శ్రీలత,ర్యాంకింగ్ పద్మజ, ప్లేస్మెంట్ డైరెక్టర్ వెంకటాచలం, కన్వీనర్ అరుణకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాగులో నుంచి రోడ్డు ..మౌనంగా అధికారులు

**– వాగులు కబ్జాలు చేపడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు**



**మర్పల్లి ఆగస్ట్ 29 (జనంసాక్షి):** ఏదేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి. డబ్బులుంటే చాలు దేన్నైనా కొనేయచ్చని వ్యాపారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనుకుంటున్నారు. అధికారుల సైతం బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలకడం వారు ఎలాంటి పనులు చేసిన వారికి మద్దతు ఇవ్వడం షరా మామూలుగా మారింది. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామంలో 231/పి సర్వే నెంబర్ లో 7 ఎకరాల లో వెంచర్ చేశారు. ఈ వెంచర్ కు వాగులో నుంచి రెండు పైపులను వేసి దానిపై రోడ్డును ఏర్పాటు వేసి రాకపోకలు సాగిస్తున్నారు. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తే రోడ్డు తెగిపోవడం ఖాయమని నీటి ప్రవాహానికి అడ్డు వేయడం ఎంతవరకు సమంజసం అని కొందరు ఆరోపిస్తున్నారు. ప్లాట్లు విక్రయించడానికి అందమైన బ్రోచర్లు తయారు చేసి సదుపాయాలు కల్పిస్తున్నామని అన్ని వసతులు ఉన్నాయని నమ్మిస్తూ వినియోదారులను ఆకర్షిస్తున్నారు. హైదరాబాద్ వాసులు టార్గెట్గా మర్పల్లి మండలంలో ఇలాంటి వెంచర్లు అనేకంగా ఉన్నాయి. ముఖ్యంగా ఫాం లాండ్ పేరుతో గుంట ల చొప్పున విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారుల కు డబ్బులను ఎరవేసి రావాల్సిన అన్ని అనుమతి పత్రాలను తీసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వెల్చర్లను సందర్శించి చర్యలు తీసుకుంటారో లేదో చూడాలి.

## బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**– ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఆగస్టు29(జనంసాక్షి):** బహుజన విప్లవ వీరుడు గోల్కొండ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం శంషాబాద్ మండల నానాజీపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ ఆయన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాలు బహుజనుల ఐక్యత, చైతన్యం కోసం ఎంతో త్యాగం చేసినటువంటి మహనీయులు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ , నాయకులు చంద్రారెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ దండు ఇస్తరీ, శంషాబాద్ మండల గౌడ సంఘం , ననాజ్ పూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, మాజీ ఎంపిటిసిలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ట్రాన్స్‌పోర్టేషన్‌లో నిబద్ధతను పెంచుకోవాలి

## మాదాపూర్ ట్రాఫిక్ జాయింట్ సిపి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ మాదాపూర్ జోన్ పరిధి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ట్రాఫిక్ నిబంధనలు, స్కూల్ ట్రాన్స్పోర్ట్ విషయంలో తప్పకుండా నిబద్ధతను పాటించాలని సైబరాబాద్ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపి డాక్టర్ గజరావు భూపాల్ పేర్కొన్నారు. శుక్రవారం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం తో కలిపి సిపి సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలోని సమావేశ మందిరంలో సమన్వయ సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ సిపి మాట్లాడుతూ స్కూల్ వాహనాలను ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించేలా స్కూళ్ల యాజమాన్యాలు ప్రోత్సహించాలని, ప్రైవేట్ కార్ల వినియోగం తగ్గించేలా తల్లిదండ్రుల కు అవగాహన కల్పించాలని సూచించారు. రద్దీ ఎక్కువగా వుండే సమయాల్లో స్కూల్ పక్కన, యు-టర్న్ తీసుకునే ప్రాంతాల్లో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, తదనుగుణంగా స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ వాహనాలకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల న్నారు. ప్రధానంగా ఒకే మార్గంలో ఎక్కువ స్కూల్ వాహనాల రద్దీ పెరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఆయా స్కూల్ యాజమాన్యాలను ఆదేశించారు. స్కూల్ వేళల్లో వ్యత్యాసం పాటించడం వలన రోడ్లపై వాహనాల రద్దీని తగ్గించవచ్చుని, తద్వారా ట్రాఫిక్ అంతరాయం కూడా తగ్గుతుందన్నారు. స్కూల్ యాజమాన్యా లు కార్ పూలింగ్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా వారి వ్యక్తిగత వాహనాల వినియోగంతగ్గి వాహనాల రద్దీని తగ్గించడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. బస్సు డ్రైవర్లకు నిరంత రం ఆల్కహాల్ పరీక్షలు నిర్వాహించాలని, తద్వారా విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం కల్పించవచ్చని వివరించారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ట్రాఫిక్ పోలీసులు కలిసి సమర్థవంతమైన, సురక్షిత ట్రాఫిక్ నిర్వహణలో భాగస్వామ్యం అవ్వాల్సిన అవసరాన్ని ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపి ఎత్తి చూపారు. ఈ సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీఎస్సీ సిఈఓ నావేద్ ఖాన్, శాంతామారియా ఇంటర్నేషనల్ స్కూల్, ఫినిక్స్ గ్రీన్స్ ఇంటర్నేషనల్ స్కూల్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్ నార్సింగి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నానక్ రామ్ గూడ, చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ మజీద్ బండ, మెరీడియన్ స్కూల్ మాదాపూర్, ఓక్ రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నానక్ రామ్ గూడ, ఎన్ఏఎస్ఆర్ స్కూల్ గచ్చిబౌలి, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్, బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ తదితర స్కూల్ యాజమాన్యాలు పాల్గొన్నాయి.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన డా. ఏఎస్ రావు నగర్ ధార్మిక సంఘం నాయకులు



**కాప్రా,ఆగస్టు29 (జనం సాక్షి ) :** ఉప్పల్ నియోజకవర్గంలోని డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ ధార్మిక సంఘం నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 2వ తేదీన డా. ఏ.ఎస్. రావు నగర్‌లోని హనుమాన్ దేవాలయంలో నిర్వహించనున్న సామూహిక కోటి దీపోత్సవ పూజల ఏర్పాట్లపై ఎమ్మెల్యేతో చర్చించారు. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వచనాలు అందించాలని నేతలు ఎమ్మెల్యేను కోరారు. సంఘం తరఫున నాయకులు కోటి దీపోత్సవ పూజల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి సంవత్సరం ఈ పూజలలో వేలాది మంది భక్తులు పాల్గొంటారని, ఈసారి కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంఘ నాయకులను అభినందిస్తూ, ప్రభుత్వ స్థాయి నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, భార్గ రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, మురళి పంతులు,సిహెచ్. కృష్ణారావు, కృష్ణమూర్తి, నర్సింగ్ రావు, చంద్ర కుమార్, మల్లికార్జున్ రావు, సూర్య ప్రకాష్, సూర్య నారాయణ, శివ, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హృదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విత్తన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

**హైదరాబాద్ :** వినాయక చవితి సందర్భంగా, హృదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విత్తన మట్టి గణపతి విగ్రహాన్ని, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హగ్డే ఐపీస్ కి,మిస్ ఇండియా వరల్డ్ 2020 మానస వారణాసి, మాదాపూర్ డీసీపీ డా. జి వినీత్ ఐపీస్ కి హృదయం ఫౌండేషన్ అధ్యక్షులు అమ్ముల మధుకర్ యాదవ్ అందచేశారు. అలాగే హైదరాబాద్ లోని కేబీఆర్ పార్క్ ఆవరణలో విత్తన మట్టి గణపతి విగ్రహాలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హృదయం ఫౌండేషన్ ప్రెసిడెంట్ అమ్ముల మధుకర్ యాదవ్, సభ్యులు వినయ్, దేవా, నాగరాజు, జీహె చ్ ఎంసీ సిబ్బంది పాల్గొన్నా రు. మట్టి వినాయకుడిని పూజించడం ద్వారా, మనం పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా, దైవారాధన చేసిన పుణ్యాన్ని కూడా పొందుతామని ఈ సందర్భంగా మధుకర్ యాదవ్ తెలిపారు.

# హిందూ ఉత్సవ కేంద్ర సమితికి 3లక్షల 1 వెయ్యి 116 విరాళం

## పట్నం మహేందర్ రెడ్డి తనయుడు పట్నం రినీష్ రెడ్డి



**తాండూరు అగస్టు 29(జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తనయు డు పట్నం రినీష్ రెడ్డి చేతుల మీదుగా హిందూ ఉత్సవ కేంద్ర సమితి కి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తాండూర్ పట్టణం లోని వారి నివాసంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ నర్సిములు మరియు కమిటీ సభ్యులకు విరాళంగా 3లక్షల 1 వేయి 116 రూపాయలను యువ నాయకుడు రినీష్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవా లని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గద్దలి పరిమళ రవీందర్, యువ నాయకులు బిర్కెట్ రఘు,పునీత్ కుమార్, సంకేత్ కమిటీ సభ్యులు పర్యాద రామకృష్ణ,పరమటి వెంకట్, అశోక్,దేవగారి రమేష్,రజక నర్సింహా,వద్దే పరమేష్,దివిటి ఎల్లప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అంకురార్పణ...అరికెపూడి

పరిజ్ఞానాన్ని జోడించి ఆర్సిసి బాక్స్ డ్రైన్ నిర్మాణాన్ని నెలకొల్పుతుండడంవల్ల వర్షపునీటి పారుదలకు చక్కటి అవకాశం లభించినట్టు అయిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేయించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని అగ్రగామిగా అభివృద్ధి పరచడానికి నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు. అడిగిన వెంటనే శేరిలింగంపల్లి అభివృద్ధికి భారీగా నిధులను కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శేరిలింగంపల్లి ప్రజల పక్షాన ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శేరిలింగంపల్లిలో వరద నీరు నిలవకుండా వర్షం నీటిని నియంత్రించే పనులకు కోట్ల అంచనా వ్యయంతో పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి నారాయణ చెరువును పరిశీలించిన అదనపు డిసిపి వెంకటరమణ

**ఘట్కేసర్ ఆగస్టు 29(జనం సాక్షి):** ఘట్కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ గ్రామంలో ఉన్న లక్ష్మి నారాయణ చెరువును అదనపు డిసిపి వెంకటరమణ, ఎసిపి చక్రపాణి తో కలిసి పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బీ-బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ , బాలస్వామి, రాజు, మునిసిపల్ కమిషనర్ రాజేష్, పోచారం కమిషనర్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... గణపతి నవరాత్రులు సందర్భంగా ఎదులాబాద్ లో ఉన్న లక్ష్మి నారాయణ చెరువు పరిశీలించి నిమర్జనం కోసం అన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం అని నిమర్జన వాహనాలకు రోడ్డు, విద్యుత్ దీపాలు, క్రెన్‌లు, సిసి కెమెరాలు అన్ని వసతులు కల్పిస్తామని తెలుపుతూ.. వినాయక నిర్వాహకులు కూడా ఎంతో జాగ్రత్త గా స్వామి వారిని నిమజ్జనం చేయాలని చెరువు సమీపంలో ఉన్న పోలీస్ వారికీ మునిసిపల్ కార్మికులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల కుమార్, కీసర ఆలయం డైరెక్టర్ అమర్, రాజేందర్, పోలీస్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, వివిధ హొదాలో ఉన్న నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రుల పూజ

**ఘట్కేసర్ ఆగస్టు 29(జనం సాక్షి):** గణేష్ నవరాత్రులు సందర్భంగా మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ ఆరో వార్డు అన్నోజిగూడ కే.ఎల్. మహేంద్ర నగర్ దివ్యాంగుల సకలాంగుల కాలనీలో గణేష్ నవరాత్రుల పూజా కార్యక్రమంలో భాగంగా పూజ కార్యక్రమం జై శ్రీరామ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. యువత అద్వర్యంలో 2 వ సంవస్తరము నిలుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్ రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం శ్యామ్ కుమార్, కోశాధికారి జింకల యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ పి ఎల్లయ్య, ఎస్కే అన్వర్ పాషా, తెలంగాణ రాష్ట్ర వికలాంగ సమితి ఉపాధ్యక్షులు %డ% యు ఎల్ బి దివ్యాంగుల అసోసియేషన్ గౌరవ సలహాదారు,జర్నలిస్టు మొక్క ఉపేందర్ గౌడ్, రాజు గౌడ్, టి అజయ్, జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ పి ప్రవీణ్, రాజు గౌడ్, లక్ష్మణ్ భాస్కర్, వెంకట్, అర్జున్, విగ్నేష్, బన్నీ, అజీష్ పాషా, ఎస్కే సర్వర్ పాషా, రాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రదాయాలు తీసుకొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# గొర్రెల మృతితో గొల్ల కుటుంబాలకు ఆర్థిక నష్టం

## బిజెపి, కురుమ సంఘం నాయకుల పరామర్శ, న్యాయం కోసం వినతి



**బొంరాస్ పేట, ఆగస్టు 29 (జనం సాక్షి):** మండల పరిధిలోని నాందార్‌పూర్ గ్రామానికి చెందిన రాయికంటి ఎల్లప్ప, గిరి మల్కప్ప కుటుంబాలకు చెందిన 70 గొర్రెలు గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందిన సంఘటనతో ఆ కుటుంబాలు ఆర్థికంగా చిన్నబిన్నమయ్యాయి. శుక్రవారం బిజెపి నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి, గొర్రెల పెంపకంపై ఆధారపడిన గొల్ల కురుమ సమాజాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు శ్రావణ్ గౌడ్, తాలూకా నాయకుడు బంటు రమేష్, జిల్లా నాయకుడు బాబయ్య నాయుడు, ముకుంద్, ఉప్పు జగదీశ్వర్, నాగురావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా, జిల్లా కురుమ సంఘం నాయకులు కూడా బాధితులను పరామర్శించారు. రాష్ట్ర కురుమ సంఘం తరపున బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రయత్నిస్తామని వారు తెలిపారు. అనంతరం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు గండిడ్ నర్సింలు గౌడ్‌తో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బాల వెంకట రమణకు వినతి పత్రం అందజేశారు. గొర్రెల మృతికి కారణమైన వాహనాన్ని గుర్తించి, బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, జిల్లా కురుమ సంఘం నాయకులు మాజీ ఎంపీడీవో వెంకటేశం, కురుమ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు గోపాల్, కురువ శ్రీశైలం, నర్సింలు, వెంకటేష్, భూపాల్, శివరాజ్, రమేష్, వీరన్న, వెంకటన్న, శివరాం, ఒగ్గు బీరు, మల్లేష్, కిష్టప్ప, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.